డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

మెహిదీపట్నం, ఫిబ్రవరి 22: బైక్‌పై డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరిని గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 60 వేల విలువజేసే ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణి తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫ్‌నగర్‌కు చెందిన ఎన్.జగదీశ్, ముంబై శివాజీనగర్‌కు చెందిన ఆసిఫ్ షేక్ స్నేహితులు. లంగర్‌హౌస్ బాపూనగర్ నుంచి జగదీశ్, ఆసిఫ్ షేక్ కలిసి బైక్‌పై వెళ్తుండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పట్టుకున్నారు. వారిని తనిఖీ చేయగా.. 5 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ లభించింది. వీరిద్దరిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

ప్రజలతో స్నేహంగా ఉండాలి: డీజీపీ

ట్రైనింగ్ కానిస్టేబుళ్లను ఉద్దేశించి మాట్లాడుతున్న డీజీపీ రవిగుప్తా

బండ్లగూడ, ఫిబ్రవరి 22: నూతనంగా శిక్షణ పొందే కానిస్టేబుళ్లు తెలంగాణలో సైబర్ క్రైమ్‌ను అరికట్టడంలో తమ వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు డీజీపీ రవిగుప్తా పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన 685 మంది కానిస్టేబుళ్లకు గురువారం తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలన్నారు. శిక్షణ కాలంలో కానిస్టేబుళ్లు ఎవరు కూడా ఇబ్బందికి గురికావద్దని, ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్, రమేశ్ రెడ్డి, ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డైరెక్టర్ నర్మద, రాఘవరావు, టీఎస్‌పీఎ ఓఎస్‌డీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతతో పని చేయాలి

మాదాపూర్, ఫిబ్రవరి 22: శిక్షణ సమయంలో ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వం, మానసిన స్థైర్యం, వృత్తిలో నైపుణ్యం, క్రమ శిక్షణతో ఉండి.. ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని యాంటీ నార్కోటిక్ అడిషనల్ డీజీపీ సందీప్ శాండిల్య అన్నారు. కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో ఆర్మ్‌డ్ రిజర్వుడ్ (ఏఆర్) విభాగానికి చెందిన 377 మంది కానిస్టేబుళ్లకు 9 నెలల శిక్షణ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సందీప్ శాండిల్య విచ్చేసి.. 8వ బెటాలియన్ కమాండెంట్, ప్రిన్సిపాల్ సి.సన్నీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణ సమయంలో ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంతో ఉండాలన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. వృత్తి పట్ల నైపుణ్యం, క్రమ శిక్షణతో మెలగాలని చెప్పారు. శిక్షణ సమయంలో వ్యక్తి గతంగా ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సామాజిక బాధ్యతతో, అంకితభావంతో పని చేయాలని 8వ బెటాలియన్ కమాండెంట్, ప్రిన్సిపాల్ సి.సన్నీ అన్నారు. బెటాలియన్ అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం, సహాయ కమాండెంట్లు డి.సత్యనారాయణ, దేవిదాస్ రాథోడ్, రేహ్మాన్, డి.నారాయణ దాసు తదితరులు పాల్గొన్నారు.

జైలు వార్డర్లకు శిక్షణా తరగతులు

ప్రారంభించిన జైళ్ల శాఖ డీజీ సౌమ్యామిశ్రా

వార్డర్లతో జైళ్ల శాఖ డీజీ సౌమ్యామిశ్రా, జైళ్ల శాఖ (అడ్మిన్) ఐజీ రాజేశ్, ఐజీ మురళీబాబు (వెల్ఫేర్), డీఐజీలు శ్రీనివాస్, సంపత్ తదితరులు

మాదన్నపేట, ఫిబ్రవరి 22: ఖైదీలతో ఎక్కువగా గడిపేది వార్డర్లు మాత్రమే, అందువల్లే వార్డర్లు మానసికంగా, శారీరకంగా బలంగా ఉండేందు కోసం శిక్షణ ఇస్తున్నామని జైళ్ల శాఖ డీజీ సౌమ్యామిశ్రా అన్నారు. గురువారం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో వార్డర్లుగా ఎంపికైన 136 మందికి చంచల్‌గూడ జైలు ఆవరణలో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ జైళ్ల శాఖకు దేశంలో ఎంతో పేరు ఉన్నదన్నారు. అనంతరం నూతన వార్డర్లందరికీ శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ (అడ్మిన్) ఐజీ రాజేశ్, ఐజీ మురళీబాబు (వెల్ఫేర్), డీఐజీలు శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో పోలీసుల పాత్ర కీలకం

ఇంటెలిజెన్స్ చీఫ్ ఐజీ శివధర్‌రెడ్డి

గోల్నాక, ఫిబ్రవరి 22: సమాజంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, అది దృష్టిలో ఉంచుకొని శిక్షణ పొందుతూ ఉత్తమ పోలీస్‌గా ఎదగాలని రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ ఐజీ బి.శివధర్ రెడ్డి సూచించారు. గురువారం అంబర్‌పేట పోలీస్ శిక్షణ కేంద్రం (పీటీసీ)లో కొత్తగా ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణా శిబిరాన్ని ఆయన పీటీసీ ప్రిన్సిపాల్ మధుకర్ స్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో రోజు రోజుకూ విభిన్న నేరాలు చోటు చేసుకుంటూ.. పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయన్నారు. వాటిని అధిగమించేలా శిక్షణ పొందాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించేలా పోలీసుల విధులు ఉండాలన్నారు.

అంబర్‌పేట పీటీసీలో కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఇంటెలిజెన్స్ చీఫ్ ఐజీ శివధర్‌రెడ్డి

పోలీసు శాఖలో చేరాలని నేటి యువత కలలు కంటుంటారని, ఆ కలను వారు సాకారం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు.. పోలీసు ఉద్యోగాలకు చాలా తేడా ఉంటుందని, పోలీసు ఉద్యోగాన్ని ఎంచుకున్నందుకు గర్వపడాలన్నారు. పీటీసీ ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి మాట్లాడుతూ.. అభ్యర్థులకు 9 నెలల శిక్షణ ఉంటుందని, అన్ని అంశాల్లో ఉత్తమ శిక్షణ అందిస్తామన్నారు. 30 సంవత్సరాల పాటు చేసే ఉద్యోగానికి సరిపడా శిక్షణ.. తొమ్మిది నెలల కాలంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీటీసీ డీఎస్పీలు పిచ్చయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, మధన్‌మోహన్. ఇన్‌స్పెక్టర్లు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం ఇతర అధికారులు పాల్గొన్నారు.

భవన శిథిలాల కింద మృతదేహం

మూసాపేట, ఫిబ్రవరి 22: నూతన భవన నిర్మాణం కోసం పాత భవనాన్ని తొలగించిన శిథిలాల కింద ఓ వ్యక్తి మృతదేహం లభించింది. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ కథనం ప్రకారం.. మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తన పాత భవనాన్ని కూల్చివేసి.. నూతన భవన నిర్మాణం కోసం అందులో అద్దెకు నివసించే 15 కుటుంబాలను ఈ నెల 10న ఖాళీ చేయించాడు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంకు చెందిన స్వామి రెడ్డిరాజు (45)కి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కూతురు వివాహం జరిగింది. వీరందరూ మూసాపేట జనతానగర్‌లో ఉంటారు. కుటుంబంతో గొడవపడి రెడ్డిరాజు కూలీ పనులు చేసుకుంటూ.. ఒంటరిగా ఉంటున్నాడు. అతడికి మద్యం తాగే అలవాటు ఉంది. మద్యం మత్తులో వచ్చిన.. ఖాళీగా ఉన్న ఒంట్లో నిద్రించాడు. కాగా.. పాత భవనం కూల్చివేతల పనులను యాజమాని కాంట్రాక్టర్‌కు అప్పగించాడు. అతడు భవనంలో ఎవరులేరని భావించి.. జేసీబీ సహాయంతో పాత భవన శిథిలాల తొలగింపు పనులు ప్రారంభించాడు. ఆ శిథిలాలను తీసుకువెళ్లే క్రమంలో మృతదేహం బయటపడింది. భవన యజమాని తూము శ్రావణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కెనరా బ్యాంక్ భారత సరకార్ కా ఉపక్రమ్ | కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) | సిండికేట్ Syndicate

ప్రెమిసెస్ & ఎస్టేట్ సెక్షన్, కెనరా బ్యాంక్, సర్కిల్ ఆఫీస్, హైదరాబాద్

టెండరు ప్రకటన

హైదరాబాద్ వద్ద ఫ్యాట్నీ సర్కిల్ బ్రాంచ్ మరియు అబిడ్ రోడ్ బ్రాంచ్ నందు బ్యాంకుకు చెందిన ఆవరణలో స్థాపించబోయే 17 kwp & 32 kwp ఆన్-గ్రిడ్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ సిస్టం యొక్క సరఫరా, స్థాపించుట, పరీక్షించుట మరియు పని చేయించుటకు రెండు బిడ్డ విధానంలో టెండరు కోరడమైనది. ఆసక్తిగల సంస్థలు బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో లభించే నిర్దిష్ట టెండరు డాక్యుమెంటులో దరఖాస్తు చేసుకోవచ్చు. టెండరు డాక్యుమెంటు కాపీని ప్రెమిసెస్ & ఎస్టేట్ సెక్షన్, కెనరా బ్యాంక్, సర్కిల్ ఆఫీస్, # 10-3-163 & 10-3-163/A, ప్లాట్ నం. 85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500026 నుండి కూడా పొందవచ్చు.

పూర్తి చేసిన టెండరు దాఖలు చేయుటకు ఆఖరి తేది 14-03-2024న మ. 3.30 గం.వరకు.

టెండరులో అవసరకతలు, నియమ, నిబంధనలు మొ.వాటిలో ఏదైనా మార్పులు బ్యాంకు వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడును మరియు ఇందుకు సంబంధి చి తదుపరి ఎటువంటి వార్తాపత్రిక ప్రకటన జారీచేయబడదు. కావున ఆసక్తిగల పార్టీలు ఏదైనా మార్పులు మొ.వాటి కొరకు వెబ్‌సైట్‌ను చూడాల్సిందిగా కోరడమైనది. ఎట్టి కారణాలు చూపకుండా ఏదైనా లేదా అన్ని ఆఫర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంది.

అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
తేది: 22-02-2024 | కెనరా బ్యాంక్, సర్కిల్ ఆఫీస్, హైదరాబాద్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★05/05/24 - అయోధ్య కాశీ, నేపాల్, ముక్తినాథ్, రో॥ 15, యా॥ 24, రూ. 36,600/- & ★24/05/24 - చార్‌ధామ్, ఆగ్రా, ఢిల్లీ, యమునోత్రి, గంగోత్రి, కేదార్, బద్రినాథ్, రో॥ 14, యా॥ 16, రూ. 36,000/- A/C రై+బ+భో+చ. Ph: 9397617094. NT-520

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

PLOT FOR SALE

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★ఈరోజే ఇల్లు కట్టుకోవచ్చు - కాటేజ్/గెస్ట్‌హౌస్ కొరకు 1 గజం: రూ. 3,000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్)కు 2 కి.మీ., యాదగిరిగుట్టకు 4 కి.మీ. ఇండ్ల మధ్యలో... లిమిటెడ్ ప్లాట్లు మాత్రమే. A.Pravalika, 9581478475. NT-319969

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్, స్టిచ్చింగ్ చేయుటకు అర్హింటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

సెక్యూరిటీ గార్డులు

★BHEL, పటాన్ చెరువు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "సెక్యూరిటీ గార్డులు" కావలెను. పరిసర ప్రాంతాల వారికి అధిక ప్రాధాన్యత. మంచి జీతం ఇవ్వబడును. స్వామి: 9392143108 / 9652520827. NT-311582

CHANGE OF NAME

★I, Gokul Reddy, S/o Nadimpally Srikanth Reddy, R/o. Flat No: 204, Plot No 4 & 5, Sudhakar Dream Homes, Road No:2, Gayatrinagar, Meerpet, Rangareddy district, 500097 have changed My Name As "N.S. GOKUL REDDY" for all purposes. NT-311586

★I, Srikanth Reddy Dwaraka Reddy, D/o Nadimpally Srikanth Reddy, R/o. Flat No: 204, Plot No 4 & 5, Sudhakar Dream Homes, Road No:2, Gayatrinagar, Meerpet, Rangareddy district, 500097 have changed My Name As "N.S. DWARAKA REDDY" for all purposes. NT-311586

CHANGE OF NAME

★I, Balasundaram Dhayalini, D/o Balasundaram, R/o. Flat No: 204, Plot No 4 & 5, Sudhakar Dream Homes, Road No:2, Gayatrinagar, Meerpet, Rangareddy district, 500097 have changed My Name As "SRIKANTH REDDY DHAYALINI" for all purposes. NT-311586

★I, Srikanth Reddy, S/o Nadimpally Narayan Reddy, R/o. Flat No: 204, Plot No 4 & 5, Sudhakar Dream Homes, Road No:2, Gayatrinagar, Meerpet, Rangareddy district, 500097 have changed My Name As "NADIMPALLY SRIKANTH REDDY" for all purposes. NT-311586

★I, Golla Ramana S/o Golla Ramudu R/o 305, Babukhan Solitaire, P Janardhan Reddy Nagar, Gachibowli, Telangana have changed my name to Golla Vishnu Vardhan for all purposes. NT-4789

★I, MANUSHI CHOWDHURY W/o. GAUR BARAN CHOWDHURY, R/o 4-151, Kamala Nehru Nagar, Near Astalakshmi Temple, Kandiguda, Sainikpuri, Hyderabad, Telangana-500094, Changed my Name From MANOSHI BHATTACHARYA to MANUSHI CHOWDHURY NT-319972

★I, Rangamma Gattupalli D/o. Raghuma Reddy Qualification M.C.A. Designation House Wife shall henceforth be known as Gattupalli Madhavi D/o. Raghuma Reddy for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistakes. NT-319972

★I, Varakavi Swapna W/o. Mekala Jaipal Reddy, Aged 43 yrs. Occ: Housewife R/o. H.No. 16-11-247/4/A, Sainagar Colony, Moosarambagh, Amberpet, Malakpet, Hyd-500036, Change my name from Mekala Swapna to Varakavi Swapna W/o. Mekala Jaipal Reddy, for all purposes. NT-319746

I, MIRZA RAHMATULLAH BAIG, S/o. MIRZA KHURSHEED ULLAH BAIG, R/o. H.No. 10-5-332, Ahmed Nagar, First Lancer, Asif nagar, Hyderabad, T.S. My Previous name is MD MIRZARAHMATULLAHBAIG. I Changed my name to MIRZA RAHMATULLAH BAIG due to astrologer's decision. NT-313898

Manga Sree.D W/o. Malreddy Devender Reddy, R/o. H.No: 11-13-109/7/M-10, Road No: 1/A, Vasavi Colony, Near Astalaxmi Temple, SRK Puram, Saroornagar, Ranga Reddy Dist-500035. I have changed my name from Manga Sree.D, to Malreddy Bhanu Sree, today onwards I shall be known as Malreddy Bhanu Sree for all future purpose. NT-311622

LOST

★I, SUDESH CHAUHAN, S/o. Late Satyanarayana, R/o. H.No. 13-6-460/72, Mahesh Nagar Colony, Gudimalkapur, Hyderabad-500028, Telangana State. my Original Document bearing No: 5685/2021 was Stolen in my premises on 31.01.2024. If anybody found please contact: Cell: 8309991866 NT-311584

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST extra) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

చర్లపల్లి, సికింద్రాబాద్ : 9182777202 | ఎల్బీనగర్, సికింద్రాబాద్ : 9182777126 | మలక్‌పేట్, E.C.I.L: 9182777125 | ఉప్పల్, అల్కాపురి : 9182777806 | L.B.నగర్, నల్గొండ చౌరస్తా : 9182777209 | మల్లాపూర్, నాగోల్ : 9182777805 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

తాను మరణిస్తూ.. ఇతరులకు ప్రాణం పోసింది

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 22: బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన మహిళ అవయవాలను దానం చేసేందుకు ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అభినందించారు. గురువారం పాతబస్తీ హుస్సేనీఆలం కోకాబజార్ ప్రాంతానికి చెందిన రూపేశ్ విజయవర్గీ భార్య సోనమ్ విజయవర్గీ(34) రెండు రోజుల కిందట బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆమెకు బ్రెయిన్ డెడ్ అయ్యిందని వైద్యులు నిర్ధారించి, ఉస్మానియా దవాఖానకు తీసుకువెళ్లాలని సూచించారు. దీంతో జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు, ఉస్మానియా వైద్యులు బ్రెయిన్ డెడ్ అయిన మహిళ కుటుంబ సభ్యులను సంప్రదించారు. ఆమె అవయవాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. బుధవారం ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, డాక్టర్ నాగప్రసాద్, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ బి.త్రివేణి, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ పాండూ నాయక్‌తో పాటు వివిధ విభాగాల వైద్యుల స్వీయ పర్యవేక్షణలో మృతి చెందిన మహిళ దేహంలో నుంచి అవయవాలను సేకరించారు.

13 ఏండ్ల బాలికకు కాలేయం..

వరంగల్ జిల్లాకు చెందిన 13 ఏళ్ల బాలిక.. కాలేయ సమస్యతో కొన్ని రోజులుగా ఉస్మానియాలో చికిత్స పొందుతోంది. సోనమ్ నుంచి సేకరించిన కాలేయాన్ని బాలికకు అమర్చి, శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అదేవిధంగా.. రెండు మూత్ర పిండాలను నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులకు అమర్చేందుకు, రెండు నేత్రాలను సరోజిని దేవి కంటి దవాఖానకు తరలించారు. మహిళ శరీరం నుంచి సేకరించిన చర్మాన్ని ఉస్మానియాలోని చర్మనిధి కేంద్రంలో భద్రపరిచారు.

సోనమ్ విజయవర్గీ (ఫైల్)

ప్రభుత్వం సహకరించాలి..

ఎంతో బాధలో ఉన్నప్పటికీ అవయవాలను దానం చేసేందుకు ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛాన్ని అందించారు. బ్రెయిన్ డెడ్ అయిన సోనమ్ విజయవర్గికి మూడేండ్ల కుమారుడు ఉన్నాడని, ఆ బాలుడి చదువుకు సహాయం చేసి, ఆదుకోవాలని ఈ సందర్భంగా కుటుంబీకులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

పబ్‌లో మద్యం బాటిళ్లు, నగదు చోరీ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 22: ఖరీదైన మద్యం బాటిళ్లతో పాటు క్యాష్ కౌంటర్‌లో నగదును తస్కరించిన ఘటనలో పబ్ సెక్యూరిటీ గార్డుతో పాటు మరో ఇద్దరిపై జూబ్లీహిల్స్ పీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని ఆర్‌యూ పబ్‌లో ఇటీవల క్యాష్‌తో పాటు మద్యం స్టాక్‌పై ఆడిటింగ్ నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులుగా కొన్ని మద్యం బాటిళ్లు తక్కువగా కనిపించాయి. దీంతో పాటు క్యాష్ కౌంటర్ నుంచి నగదు కూడా తగ్గినట్లు గుర్తించిన పబ్ నిర్వాహకులు సీసీ పుటేజీని పరిశీలించారు. ఈ నెల 16న అర్ధరాత్రి దాటిన తర్వాత పబ్ వద్ద విధులు నిర్వహించే సెక్యూరిటీ గార్డు వినీత్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు 5వ ఫ్లోర్‌లోకి ప్రవేశించినట్లు తేలింది. మద్యం బాటిళ్లతో పాటు రూ.2లక్షల నగదును తస్కరించి పారిపోయిన విషయాన్ని గుర్తించారు. పబ్ మేనేజర్ రయాన్ అహ్మద్ గురువారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వాహనాలు చోరీ

బంజారాహిల్స్, ఫిబ్రవరి 22 : ఆఫీసు ముందు పార్క్ చేసిన బైక్ మాయమైంది. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బోడుప్పల్‌లోని జైశంకర్ కాలనీకి చెందిన ఎస్.శ్రావణ్‌కుమార్ బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని సాగర్ సొసైటీలో ఉన్న మ్యాంగో టీవీలో ఎడిటర్‌గా పనిచేస్తుంటాడు. ఈ నెల 20న సాయంత్రం డ్యూటీకి వచ్చిన శ్రావణ్ తన హోండా డ్రీమ్ బైక్‌ను ఆఫీసు ముందు పార్క్ చేశాడు. డ్యూటీ ముగించుకొని తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో బయటకు వచ్చి చూడగా.. బైక్ కనిపించలేదు. పలు ప్రాంతాల్లో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

మరో ఘటనలో ఆటో చోరీ..

మరో ఘటనలో పార్క్ చేసిన ఆటో చోరీకి గురైంది. బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని ఇందిరానగర్‌కు చెందిన బోయిన నరేశ్ ఆటో డ్రైవర్. ఈనెల 20న రాత్రి పదిన్నర గంటల సమయంలో తన ఆటోను తీసుకొచ్చి ఇంటికి సమీపంలోని అన్నపూర్ణ స్టూడియోస్ పక్కన పార్క్ చేశాడు. మరుసటి రోజు తెల్లవారుజామున వచ్చి చూడగా.. ఆటో కనిపించలేదు. గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వ్యభిచార గృహంపై దాడి..

కాచిగూడ,ఫిబ్రవరి 22: గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంట్లో వ్యభిచార గృహం నడిపిస్తున్న సూత్రధారిపై కేసు నమోదు చేసి, మహిళతోసహా ముగ్గురిని కాచిగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణ రాజు కథనం ప్రకారం.. కాచిగూడకు చెందిన జి.శ్రీనివాసులు(60) కొంత కాలంగా వివిధ రాష్ట్రాల నుంచి అమాయక మహిళలను తీసుకొచ్చి వ్యభిచార గృహం నిర్వహిస్తూ, సొమ్ము చేసుకుంటున్నారు. విశ్వసనీయ సమాచారం మేర